


# కరపత్రం

SINCE 2014

శనివారం జూన్ 7 2025 సంపుటి :0 సంచిక :233 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం: మంత్రి ఉత్తమ్

బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.



మిగతాది 2లో

## చినాబ్‌పై చికుబుకు..

### ప్రపంచంలోనే ఎత్తైన వంతెనను ప్రారంభించిన మోదీ



మిగతాది 2లో

## పిస్తా హౌస్ హోటల్ లో అగ్ని ప్రమాదం



మిగతాది 2లో

## దెయ్యాలు, కొరివి దెయ్యాలను తరిమికొట్టాలి: కవిత వ్యాఖ్యలపై స్పందించిన CM రేవంత్

**యాదాద్రి భువనగిరి:**
కేసీఆర్ దేవుడు.. కానీ ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలు ఉన్నాయంటూ ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించారు. గంధమల్ల రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు జిల్లాలో రూ.15 వందల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిర్మలాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్?లో దెయ్యాలు ఉన్నాయని ఆ పార్టీ నేతలే అంటున్నారు. ఇక నుంచి ఆ పార్టీ బీఆర్ఎస్ కాదు డీఆర్ఎస్. డీఆర్ఎస్ అంటే దెయ్యాల రాజ్య సమితి అని ప్రతిపక్ష పార్టీకి కొత్త పేరు పెట్టారు సీఎం రేవంత్. దెయ్యాలు, కొరివి దెయ్యాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పదేళ్లలో బంగారు తెలంగాణను బొందగడ్డగా మార్చారని బీఆర్ఎస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో..



# ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన చేసి తీరుతా

**మూసీ నది ప్రక్షాళన:** ఎవరు అడ్డుపడినా మూసీ నదిని శుభ్రం చేసి తీరుతామని, గోదావరి జలాలతో నింపుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**ప్రతిపక్షాలపై విమర్శలు:** మూసీ ప్రక్షాళనకు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని, ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.

**నల్లగొండ అభివృద్ధి:** నల్లగొండ జిల్లాను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఇకపై ప్రతిపక్షాలు రెచ్చగొడితే ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**గంధమల్ల ప్రాజెక్టు:** గంధమల్ల రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేసి, ఎవరూ అడ్డుపడినా ప్రాజెక్టును పూర్తిచేసి తీరుతామని స్పష్టం చేశారు.

**యాదాద్రి భువనగిరి:**
ఎవరు అడ్డుపడ్డా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించారు. గంధమల్ల రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు జిల్లాలో రూ.15 వందల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిర్మలాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో చేసిన పాదయాత్ర సమయంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజల కష్టాలు స్వయంగా చూశానని అన్నారు. నల్లగొండ రైతులకు మేలు కలిగేలా మూసీ ప్రక్షాళన చేస్తామని.. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతామని అన్నారు.బీజేపీ నేతలు నర్మదా, గంగా నది ప్రక్షాళన చేసుకోవచ్చు.. తెలంగాణ ప్రజలు మాత్రం మూసీ నదిని ప్రక్షాళన చేసుకోవద్దా అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన చేస్తుంటే ఇళ్లు కూలగొడుతున్నామని అడ్డుపడ్డారని బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. ఇక్కడి మూసీ కాలుష్యంతో సంతానం కూడా కల్గని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. మూసీ ప్రక్షాళన చేసి నది ఒడ్డున ఉండే పేదలను ఆదుకుంటామని చెప్పినా వాళ్లను రెచ్చగొట్టారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేయకుండా బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు.

2లో..

# డిజైన్లతో నాకు సంబంధం లేదు..

### ఇరిగేషన్ శాఖనే చూసుకుంది: కాళేశ్వరం కమిషన్ తో ఈటల రాజేందర్

కేసీఆర్ కాళేశ్వరం డిజైన్, నిర్మాణం అంతా తానే చేసుకున్నట్లు చెప్పారని, అన్ని నిర్ణయాలకు ఆయనే బాస్ అని ఈటల పేర్కొన్నారు.
కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని, బాధ్యులను శిక్షించాలని కమిషన్‌ను కోరినట్లు తెలిపారు.
తాను ప్రాజెక్టులో ఏమీ చేయలేదని, తన దగ్గర ఏమీ లేదని ఈటల అన్నారు.తెలంగాణకు మొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానని, 25 ఏళ్లుగా తెలంగాణ సమాజానికి సుపరిచితుడినని తెలిపారు.



మిగతాది 2లో

## తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే స్పందించరేం?: హరీశ్‌రావు



**తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే బనకచర్ల అంశంపై రాష్ట్ర భాజపా నేతలు ఎందుకు స్పందించడం లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు.**

2లో..

దుబ్బాక: తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే బనకచర్ల అంశంపై రాష్ట్ర భాజపా నేతలు ఎందుకు స్పందించడం లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు.




- »కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన 25,000 కోట్ల అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఈ నోటీసులు ఇచ్చింది.
- » కేటీఆర్ ఆరోపణలపై ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఆత్రం సుగుణ అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.
- » కేటీఆర్ ఈ కేసును హైకోర్టులో సవాల్ చేయగా, హైకోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.
- » హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆత్రం సుగుణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

2లో..

# కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌కు ఊరట

**– ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు**

బెంగళూరు తొక్కిసలాటకు సంబంధించి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం, ఈవెంట్ ఆర్గనైజర్ డీఎన్‌ఏ ఎంటర్-ట్రైన్‌మెంట్‌తో పాటు- కేఎస్‌సీఏపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ కేఎస్‌సీఏ న్యాయస్థానాన్ని ఆశ్రయించా.. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ ఇచ్చింది.ఐపీఎల్ 2025 ఛాంపియన్ గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు- విజయోత్సవ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటతో తమకు ఎలాంటి సంబంధం లేదని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ వెల్లడించింది. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం, ఆర్సీబీ యాజమాన్యం, ఈవెంట్ నిర్వాహకుల తీరు వల్లే కొనసాగిందన్నారు. అభిమానులను కట్టడి చేయడంలో పోలీసులు విఫలం అయ్యారు.. వారు చేసిన పొరపాటుకు కేఎస్‌సీఏపై కేసులు పెట్టడం తగదని విమర్శించింది. దీనిపై కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఆర్సీబీ జట్టు విజయోత్సవ ర్యాలీతో తమకు ఎలాంటి సంబంధం లేదని కేఎస్‌సీఏ వెల్లడించింది. ప్లేయర్స్ ను సత్కరించాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది.. అది కూడా ఎం చిన్నస్వామి స్టేడియంలో జరగలేదు.. విధాన సౌధ దగ్గర కొనసాగదింది.. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ- సీఎంతో పాటు- కేబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు సైతం పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అధికారులు పర్మిషన్ ఇచ్చారు.. ఇందులో కేఎస్‌సీఏ జోక్యం కొంచెం కూడా లేదన్నారు. కేవలం వేదికను రెండ్ కు ఇవ్వడం, క్రికెట్ సంబంధిత వ్యవహారాల వరకే అసోసియేషన్ బాధ్యత తీసుకుంటుందని కేఎస్‌సీఏ పేర్కొనింది.

# ఇకనుంచి ఏటా డీఎస్సీ నిర్వహణ : లోకేశ్

ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇకనుంచిఏటా డీఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తామన్నారు. శుక్రవారం నుంచి మొదలైన డీఎస్సీ సందర్భంగా ఆయన మాట్లాడారు. పకడ్బందీగా పరీక్షలు ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు చెప్పారు. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహించి టీ-చర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించామన్నారు. మొట్టమొదటి సారిగా నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లు-గా పదోన్నతి కల్పించామని గుర్తు చేశారు. నూరుశాతం అక్షరాస్యత కోసం ప్రాజెక్ట్ ప్రారంభించినట్లు- వెల్లడించారు. విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు.

# ప్రాణాంతక నిర్లక్ష్యం

హద్దులెరుగని అభిమానం, నిర్వాహకుల అంతులేని నిర్లక్ష్యం, తన బాధ్యతేమిటో పూర్తిగా మరి చిన ప్రభుత్వం... వెరసి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం సాయంత్రం 11 నిండు ప్రాణాలు బలయ్యాయి. మరో 50 మంది గాయాలపాలై ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటుండగా, అందులో అయిదుగురి స్థితి ఆందోళనకరంగా ఉన్నదంటున్నారు. దుర్మరణం పాలైన వారిలో ఎక్కువమంది టీనేజ్ వయస్కులు.ఎంతో భవిష్యత్తుగల యువత ప్రాణాలు ఇలా హఠాత్తుగా కడతేరిపోవటం వారి తల్లిదండ్రులకూ, తోబుట్టువులకూ మాత్రమే కాదు... సమాజం మొత్తానికి తీవ్ర దుఃఖం కలిగించే అంశం. ఒక కథనం ప్రకారం ఈ కార్యక్రమానికి రాయల్ చాలెంజెర్స్‌బెంగళూరు(ఆర్‌సీబీ), కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ), డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థల్లో ఏ ఒక్కరూ అనుమతి తీసుకోలేదు! ఇంతకన్నా దారుణం ఉంటుందా? ఇప్పుడు సిటీ పోలీసు కమిషనర్‌నూ, డెప్యూటీ కమిషనర్‌నూ సస్పెండ్ చేశామంటున్నారు. మంచిదే. ఇతరుల మాటేమిటి? సెలబ్రిటీలు వచ్చినప్పుడూ, రాజకీయ సభలప్పుడూ, మతసంబంధ ఉత్సవాల సంద ర్భాల్లో భారీయెత్తున జనం గుమిగూడటం... తొక్కిసలాటలు, మరణాలు రివాజుగా మారాయి. కానీ ప్రభుత్వాలు, పోలీసులు నేర్చుకున్నదేమీ ఉండటం లేదని ఇవి పునరావృతం అవుతున్న తీరు చూస్తే తెలుస్తుంది. ఈ ఏడాది జనవరి మొదట్లోనే తిరుపతిలో టీటీడీ నిర్వాకం కారణంగా తొక్కి సలాటకు ఆరుగురు బలయ్యారు. ఆ నెలాఖరులో ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా వద్ద ఇలాంటి దుర్ఘటనలోనే 30 మంది చనిపోయారు. ఆ మరుసటి నెలలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట వల్ల 18 మంది కన్నుమూశారు. ఎన్ని ప్రాణాలు పోతే ప్రభుత్వాలు మేల్కొంటాయి? సామాజిక మాధ్యమాల ప్రభావమేమిటో అందరికీ తెలుసు. వాటిల్లో ఆ కార్యక్రమం గురించి ఆర్‌బీసీయే విస్తృత ప్రచారం చేసింది. తామున్నచోటికి అభిమాన ఆటగాళ్లు రాబోతున్నారని యువత ఉవ్విళ్లూరటం అసాధారణమేమీ కాదు. మన దేశంలో క్రికెట్‌కు మరే క్రీడకూ లేనంత ఆకర్షణ ఉంది. విరాట్ కోహ్లీ వస్తున్నాడంటే అది మరిన్ని వందల రెట్లు పెరుగుతుంది. ఇవి చాలవా పకడ్బందీ ముందస్తు ఏర్పాట్లు చేసుకోవటానికి? నిజానికి బెంగళూరు, దాని శివారు ప్రాంతాల్లో మంగళవారం రాత్రి నుంచే అభిమానుల కోలాహలం మొదలైందని, బుధవారం ఉదయం నుంచి అది క్రమేపీ పెరుగుతూ పోయిందని మీడియా కథనాలు చెబుతున్నాయి. ఇదంతా గమనించాక సాయంత్రం కార్యక్రమానికి అభిమానులు పోటెత్తుతారన్న అంచనా వుండొద్దా? బుధవారం వీధులన్నీ కిక్కిరిసిన వైనం గమనించి క్రికెటర్ల ర్యాలీని రద్దుచేసి కూడా 35,000 మందికి మాత్రమే సరిపడే స్టేడియంలో వేడుకలు సజావుగా ముగుస్తాయని ఎలా అనుకోగలిగారు? అందులోనూ ఈ కార్యక్రమానికి టిక్కెట్ విక్రయాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ లేవు. మొత్తానికి స్టేడియంకు వెళ్తే తమ అభి మాన క్రికెటర్లనూ, వారు గెల్చుకున్న కప్పునూ స్వయంగా చూడొచ్చన్న సందేశం ప్రచారమైంది. పర్యవసానంగా నియంత్రణకు అందని రీతిలో లక్షల సంఖ్యలో అభిమానులు గుమిగూడారు.కార్యక్రమం కోసం 5,000 మంది పోలీసులను మోహరించామని, అయినా ఈ విషాదం చోటు చేసుకున్నదని కంటతడి పెడుతూ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ చెప్పారు. పోలీసులు తమ శాయశక్తులా విధులు నిర్వర్తించారని, దాదాపు మూడు లక్షలమంది రావటంతో విఫల మయ్యామని ఆయన వివరించారు. కానీ ఆ తర్వాత కొన్ని గంటలకే భద్రతా ఏర్పాట్ల కోసం 1,000 మంది పోలీసుల్ని రంగంలోకి దించామని ప్రభుత్వ న్యాయవాది రాష్ట్ర హైకోర్టులో చెప్పారు. ఇది ప్రభుత్వ యంత్రాంగంలో నెలకొన్న అయోమయాన్ని సూచిస్తోంది. అసలు ఆ వేయి మందైనా ఉన్నారా అనే సంశయాన్ని కలగజేస్తోంది. ప్రత్యక్ష సాక్షులైతే పోలీసుల సంఖ్య మొదటి నుంచీ తక్కువేనంటున్నారు. ఇంతమంది గుమిగూడే సందర్భాల్లో జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ) సలహా తీసుకోవాలి. కానీ అదీ జరిగినట్టు లేదు. అసలు ఎవరు ఏ గేటువైపు వెళ్లాలో, ఎవరెక్కడ కూర్చోవాలో సూచించే బోర్డులు లేవు. మహిళలు, పిల్లల కోసమైనా విడిగా ప్రవేశద్వారం ఉండాలని నిర్వాహకులకు తోచలేదు. అభిమానుల్ని క్యూలో నియంత్రించేవారూ లేరు, పకడ్బందీ బ్యారికేడ్లూ లేవు.

# మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్‌కు శుక్రవారం (జూన్ 6) సుప్రీంకోర్టు నోటీసులిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన 25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

కాంగ్రెస్ ప్రభుత్వం 25వేల కోట్లు అవినీతికి పాల్పడిందని కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. కేటీఆర్ ఆరోపణలపై ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో ఆత్రం సుగుణ ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుని హైకోర్టుపై సవాల్ చేశారు కేటీఆర్.. హైకోర్టు కేటీఆర్ కు అనుకూలంగా తీర్పుచెప్పింది.

అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆత్రం సుగుణ సుప్రీంకోర్టుకు వెళ్లారు. శుక్రవారం ఆత్రం సుగుణ పిటిషన్ పై జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషన్ పై సమాధానం చెప్పాలని కేటీఆర్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# పిస్తా హౌస్ హోటల్ లో అగ్ని ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణం అశోక్ నగర్ వద్ద ఉన్న పిస్తాహౌస్ హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం (జూన్ 6) మధ్యాహ్నం పిస్తా హౌస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు.

ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో హోటల్ సిబ్బంది, అధికారులు, స్థానికులు ఊపిరీ పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదం కారణంగా భారీగానే ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. ఎంతమేర జరిగిందన్నది తెలియాల్సి ఉంది. హోటల్?లో అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దెయ్యాలు, కొరివి దెయ్యాలను తరిమికొట్టాలి: కవిత వ్యాఖ్యలపై స్పందించిన CM రేవంత్

మొదటిపేజీ తరువాయి

వాసాలమర్రిలో ఇండ్లు కూలగొట్టి స్మశానం చేశారు.. ఆ గ్రామ పరిస్థితి ఏంటో ఇప్పుడు చూడాలి. వాళ్ల ఫామ్ హౌస్?కు రోడ్డు వేసుకోవడానికి నక్క జిత్తులు వేశారని ఫైర్ అయ్యారు.

రాష్ట్ర ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంటే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఏనాడైనా ఫస్ట్ తారీఖున జీతాలు పడ్డాయా అని ప్రశ్నించారు. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. ప్రైవేట్ సెక్టార్లో యువతకు లక్ష ఉద్యోగాలు కల్పించామన్నారు. కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా పేద విద్యార్థుల కోసం యంగ్ ఇండియా స్కూళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు.

# చినాబ్‌పై చికుబుకు..

**ప్రపంచంలోనే ఎత్తైన వంతెనను ప్రారంభించిన మోదీ**

మొదటిపేజీ తరువాయి



శతాబ్దపు కల నేటితో సాకారమైంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి అయిన చినాబ్ ఉక్కు వంతెన ను ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. కట్‌ఢా నుంచి కశ్మీర్‌కు వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా ఆ వంతెన అందుబాటులోకి వచ్చింది. అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న బ్రిటీష్ కాలం నాటి ప్రణాళిక ఇప్పటికి కార్యరూపం దాల్చింది. అలాగే కట్‌ఢాలో రూ.46వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. కట్‌ఢా-శ్రీనగర్ మధ్య రైలుకు ఆయన జెండా ఊపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి)ను కూడా ప్రారంభించారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రధాని జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉధంపుర్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన మోదీ.. వంతెన ప్రారంభానికి ముందు దానిని పరిశీలించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా చినాబ్, అంజీ వంతెనలపై పరుగులు తీసిన వందేభారత్ రైలులో మోదీ ప్రయాణించారు. అనంతరం మోదీ కట్‌ఢాలో బహిరంగ ర్యాలీలో పాల్గొంటారు. ఉగ్రదాడి నేపథ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు.

రైలు మార్గం ద్వారా కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో ఈ వంతెన భాగం. చినాబ్ నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించారు. దీని పొడవు 1,315 మీటర్లు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై ఉన్న షుబాయ్ రైల్వే వంతెన (275 మీటర్లు ఎత్తు) పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. అతివేగం, భూకంపాలు, వరదలు, బాంబు పేలుళ్లను సైతం తట్టుకునేలా అత్యాధునిక సాంకేతికతతో దీనిని నిర్మించారు. దీని ప్రారంభంతో జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. ఈ వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు అని ఇంజినీర్లు చెప్తున్నారు. దీనిపై గరిష్ఠంగా 100కి.మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. 1.31 కి.మీ. మేర విస్తరించిన దీని నిర్మాణానికి కేంద్రం సుమారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. అలాగే 28వేల టన్నుల ఉక్కును వినియోగించినట్లు తెలుస్తోంది. 2002లో అటల్ బిహారీ వాజ్‌పేయీ హయాంలో ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. అంటే ఇప్పుడు 23 ఏళ్ల తర్వాత ఇది పూర్తయింది.

## డిజైన్లతో నాకు సంబంధం లేదు.. ఇరిగేషన్ శాఖనే చూసుకుంది: కాళేశ్వరం కమిషన్ తో ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరైన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు.. కాళేశ్వరం డిజైన్లతో తనకు సంబంధం లేదని.. అంతా ఇరిగేషన్ శాఖ చేసుకుందని అన్నారు. కాళేశ్వరం బాధ్యులను శిక్షించాలని అన్నారు ఈటల. కాళేశ్వరం కార్పొరేషన్ తో కూడా ఆర్థిక మంత్రికి సంబంధం ఉండదని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు మాత్రమే ఆర్థిక శాఖ బాధ్యత అని... కేటాయింపుల ప్రకారమే నిధులు ఇచ్చామని అన్నారు. కాళేశ్వరం డిజైన్, నిర్మాణం అంతా తానే చేసుకున్నట్లు కేసీఆర్ చెప్పారని.. అన్ని నిర్ణయాలకు కేసీఆర్ బాస్ అని అన్నారు.

కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని.. బాధ్యులను శిక్షించాలని కమిషన్ ను కోరినట్లు తెలిపారు ఈటల. కాళేశ్వరం ప్రాజెక్టులో తానేమీ చేయలేదని, తన దగ్గర ఏమీ లేదని అన్నారు. తెలంగాణకు మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానని, తెలంగాణ సమాజానికి 25ఏళ్లుగా సుపరిచితుడిని అని అన్నారు ఈటల. 2016లో తుమ్మడిహెట్టి ప్రాజెక్టు అంచనా రూ.16 వేల 500 కోట్లు అని, ఆ తర్వాత రూ. 38 వేల కోట్లకు పెరిగిందని అన్నారు.

తుమ్మడిహెట్టిపై మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసిందని.. ఆ ప్రాజెక్టు ద్వారా నీటి అవసరాలు తీరవని రిపోర్టులు వచ్చాయని అన్నారు ఈటల. ప్రత్యామ్నాయం చూడాలని ప్రభుత్వం కోరితేనే కాళేశ్వరం ఎంపిక చేశామని అన్నారు. టెక్నికల్ అంశాలన్నీ పరిశీలించాకే కాళేశ్వరం నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కాళేశ్వరానికి మొదట రూ. 63 వేల కోట్లు అంచనా వేయగా.. ఆ తర్వాత రూ. 83 వేల కోట్లకు పెరిగిందని... చివరికి ఎంతయ్యిందో తెలీదని అన్నారు ఈటల రాజేందర్.

## ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన చేసి తీరుతా: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఎంతో మంది మహానీయులు పుట్టిన జిల్లా నల్లగొండ. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇక్కడి ప్రజలు ఎంతో చైతన్యంగా పోరాడారు. అలాంటి నల్లగొండ జిల్లాను గత బీఆర్ఎస్ సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఇకపై ప్రతిపక్షాలు పేదలు, రైతులను రెచ్చగొడితే నల్లగొండ జిల్లా ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గంధమల్లను గత ప్రభుత్వం ఎందుకు పూర్తిచేయలేకపోయిందని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి.. ఎవరూ అడ్డుపడ్డా గందమల్ల ప్రాజెక్ట్ పూర్తి తీసి తీరుతామని తేల్చి చెప్పారు.

యాదగిరి గుట్ట నరసింహుడి ఆశీస్సులతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. ప్రజల సంక్షేమంతో పాటు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తే యాదాద్రిని యాదగిరిగుట్టగా మారుస్తామని చెప్పినాం.. చెప్పినట్లుగానే పవర్?లోకి వచ్చాక భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చామన్నారు. టీటీడీ తరహాలో వైటీడీ బోర్డు చేశామని.. త్వరలోనే వైటీడీ బోర్డును నియమిస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ యాదగిరిగుట్టపై ఆటోలను కూడా నిషేధించిందని.. గుట్టపై భక్తులు నిద్ర చేసేందుకు కూడా అనుమతి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు.

## తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు.

"ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. ఎంత వరకైనా పోరాడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారు"అని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

# తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే స్పందించరేం?: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రయోజనాలు ఆ పార్టీకి పట్టవా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాకలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి ఆయోగ్ సమావేశంలో బనకచర్ల అంశంపై ప్రధాని మోదీని ఎందుకు ప్రశ్నించలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. అపెక్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని ఎందుకు కోరడం లేదో చెప్పాలన్నారు.

"సుప్రీంకోర్టుకు వెళ్లయినా సరే బనకచర్లను ఆపుతాం. ఎలాంటి అనుమతులు లేకున్నా ఏపీకి కేంద్రం నిధులిస్తోంది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖలు రాసి చేతులు దులిపేస్తున్నారు. శ్రీశైలం కుడి కాల్వ లైనింగ్ పనులు జరుగుతున్నా.. అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లమన్నా స్పందించడం లేదు. శ్రీశైలం కుడి కాల్వ లైనింగ్ పనులను వెంటనే నిలిపివేయించాలి. బనకచర్లపై రాష్ట్ర భాజపా నేతలు ఎందుకు నోరు మెదపడం లేదు? గోదావరి జలాలపై తెలంగాణ శాశ్వతంగా హక్కు కోల్పోయే ప్రమాదముంది. శ్రీశైలం కుడి కాల్వ లైనింగ్ పనులు పూర్తయితే రోజుకు 90 వేల క్యూసెక్కుల నీటిని ఏపీకి తీసుకెళ్తారు. అదే జరిగితే హైదరాబాద్‌కు తాగునీరు కూడా దక్కదు. కేఆర్ఎంబీ కళ్లు మూసుకుని ఏపీకి దాసోహమైంది" అని హరీశ్‌రావు ఆరోపించారు.

# సంఘ బహిష్కరణ చేసే హక్కు సీతక్కకు ఉందా ?

**- సంఘ బహిష్కరణ చట్ట వ్యతిరేకం అని సీతక్కకు తెలుసా?**

**- ఒక మంత్రిగా సీతక్క చట్ట వ్యతిరేక వ్యాఖ్యలు చేయవచ్చా ?**

**బోయిని సత్యనారాయణ, అడ్వకేట్**

నిన్న సోషల్ మీడియాలో, ప్రధాన వార్త పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క "సంఘ బహిష్కరణ" అంటూ మాట్లాడిన విషయం ప్రముఖంగా ప్రచారంలోకి వచ్చింది. హైదరాబాదులో సంక్షేమ శాఖ అధికారులు, సిడిపిఓలు, అంగన్ వాడి సూపర్వైజర్లతో జరిగిన రెండు రోజుల సదస్సులో సీతక్క ప్రధానోపాన్యాసం చేశారు.


ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ బాలికలను వేధించినా, హింసించినా, అత్యాచారాలు మానభంగాలు చేసినా సంఘ బహిష్కరణ చేస్తామని స్టేట్మెంట్ ఇచ్చింది. పసి బాలికలపై, స్త్రీలపై అరాచకాలు, అత్యాచారాలు, అంతులేని హింసా సంఘటనలను మనం చూస్తున్నాం. ఈ సంఘటన పట్ల ప్రజలు వేదన చెందుతున్నారు. నేరస్తులను కఠినంగా శిక్షించాలని గొంతెత్తి ప్రదర్శనలు కూడా చేస్తున్నారు. అందులో నుంచి పుట్టిందే "నిర్భయ చట్టం".

ఈ అత్యాచారాలు హింస ఆపడానికి ప్రభుత్వాలు పోలీసులు నిరంతరం కృషి చేస్తూనే ఉన్నాయి.

ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు సామాన్య పౌరులు భావావేశం వ్యక్తపరచడం సర్వ సాధారణమే.సీతక్క సగటు పౌరురాలు కాదు. సమాజాన్ని నడిపించే ఒక నాయకురాలు. సీతక్క మామూలు వ్యక్తి కాదు. అధికారం చేతిలో ఉన్న అసాధారణ శక్తి.సీతక్క హోమ్ శాఖ మంత్రి కాకున్నా. ప్రభుత్వ పాలనలో ఉన్న ఒక బాధ్యతాయుతమైన మంత్రి. ఒక పౌరురాలిగా సీతక్క సగటు మనిషి భావావేషాన్ని చూపితే సరిపోదు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఈ అసాంఘిక శక్తుల అణచివేతకు సమాయత్తం చేయాలి.

**- నేరాలు జరగకూడదని, నేరాలను అదుపు చేయాలనే సీతక్క ఉద్దేశం మంచిదే.**
**భారత రాజ్యాంగం,చట్టాలు కూడా అందుకొరకే ఉన్నాయి**

ఆ చట్టాలను రాజ్యాంగాన్ని సరిగ్గా ఉపయోగించేలా చూడడము ఒక మంత్రిగా సీతక్క బాధ్యత.చాలా సందర్భాల్లో నాయకులు మైకు ముందుకు వచ్చినపుడు మైకం కమ్మి, కంట్రోల్ తప్పి మాట్లాడుతారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో సీతక్క ఇలా మాట్లాడవచ్చా? ఒక మంత్రి ఇలా మాట్లాడకూడదు. సాధారణ పౌరుని భావవ్యక్తీకరణ లాగా ఒక మంత్రి మాట్లాడకూడదు.ఒక మంత్రి ప్రజల పరంగా, పాలనపరంగా, చట్టపరంగా, రాజ్యాంగపరంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.మంత్రి ఇంటా బయట ఎక్కడ మాట్లాడినా సంయమనతో ఉండాలి. చట్టాన్ని సరైన దిశలో ఉపయోగించే పద్ధతిని ఆచరణలో చూపాలి. అప్పుడే ఈ చట్టం రాజ్యాంగం పట్ల సాధారణ పౌరునికి ఒక గౌరవము నమ్మకము ఏర్పడతాయి.మంత్రిగా సీతక్క ప్రవర్తన ఆదర్శంగా



మహిళా, శిశు సంక్షేమానికి నిపుణుల కమిటీ

• బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తే సంఘ బహిష్కరణ
• మేధోమథనం సదస్సులో మంత్రి సీతక్క

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో మహిళా శిశుసంక్షేమం కోసం నిపుణులతో సలహా కమిటీని ఏర్పాటు చేస్తామని శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఎవరైనా బాలికలపై దాడులకు పాల్పడినా, అసభ్యంగా ప్రవర్తించినా కఠిన శిక్షలు విధిస్తామని, సంఘ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహకమిటీలు ఏర్పాటు చేస్తామని, ఇవి స్వీయ రక్షణ బృందాలుగా పనిచేస్తాయని వివరించారు. జిల్లా సంక్షేమాధికారులు, సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు రోజుల మేధోమథనం సదస్సు ముగింపు కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మూడు నెలలకోసారి జిల్లాల్లో ఈ తరహాలో సమావేశాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

వీలైనన్ని 'ఊయల' కేంద్రాలు: "మహిళల భద్రత కోసం ప్రత్యేక విధివిధానాలను రూపొందిస్తాం. అసహాయ పరిస్థితుల్లోని చిన్నారులను సంరక్షించేందుకు ఊయల విధానాన్ని మరింత విస్తృతం చేస్తాం. అప్పుడే జన్మించిన చిన్నారుల్ని కొందరు చెత్త కుప్పల్లో వదిలేస్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారు. దీన్ని నివారించేందుకు వీలైనన్ని ఊయల కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. వాటిల్లో చిన్నారులను వదిలిపెడితే ప్రభుత్వమే వారి పెంపకం, బాగోగుల బాధ్యత తీసుకుంటుంది. బాల్య వివాహాల నిరోధక చట్టం నిబంధనలు త్వరలో అమల్లోకి తీసుకువస్తాం. ఈ ఏడాది వెయ్యి అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మిస్తాం" అని మంత్రి తెలిపారు. మహిళా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, బాలల హక్కుల కమిషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉండాలి.అధికారంలో ఉన్న నాయకులు సాధారణ పౌరులు కాదు.

**- సాధారణ పౌరుని లాగా ఆవేశం బాధ ప్రకటించి తప్పించుకోవడం సీతక్కకు సరికాదు.**

హైదరాబాదులో రెండు రోజులపాటు జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ నేరస్తులకు సంఘ బహిష్కరణ చేస్తాం అని మాట్లాడడం సమర్థనీయం కాదు.పైపెచ్చు ఆమె మాట్లాడిన తీరు చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ వ్యతిరేకం. ఒక వ్యక్తిని కానీ, ఒక సమూహాన్ని కానీ వెలివేయడం బహిష్కరించడం రాజ్యాంగ రీత్యా చెల్లదు. అందుకు చట్టం ఒప్పుకోదు. అలా సంఘ బహిష్కరణ చేసేవారిని చట్టం శిక్షిస్తుంది. ఒక మంత్రి అయినా, ముఖ్యమంత్రి అయిన, చివరికి ప్రధానమంత్రి అయినా,అధికారులైనా, రాజకీయ నాయకులైనా చివరికి సాధారణ పౌరుడైనా చట్టం పరిధిలోనే మెలగాలి. రాజ్యాంగం నిర్దేశించిన హద్దుల్లోనే ఉండాలి.

**- ఇక సీతక్క మాట్లాడిన విషయానికి వద్దాం**

శాంతి భద్రతలు లేని సమాజం స్మశానంతో సమానం. మంచి సమాజం నిర్మాణం కావాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలి.ఆ శాంతి భద్రతలు నెలకొల్పే పద్ధతి కూడా చట్టం పరిధిలోనే కొనసాగాలి.దీని కొరకే మన భారత రాజ్యాంగాన్ని పెద్దలు అందించారు. ఆ రాజ్యాంగం ద్వారా మన దేశ పౌరస్మృతి, శిక్షాస్మృతి మరియు చట్టాలు రూపొందాయి.

సీతక్క మాటల్లోని అంతరార్థం మంచిదే కావచ్చు. కానీ చట్టం ప్రకారం సమర్థనీయం కాదు. పైగా సీతక్క మాట్లాడింది నేరంగా పరిగణించబడుతుంది.

మన భారత దేశంలో అనాదిగా సమాజంలో ఎన్నో అనాచారాలు ప్రబలిపోయి ఉన్నాయి. కొన్ని సామాజిక అపశృతుల నివారణకు నిర్దిష్ట చట్టాలు రూపొందించబడలేదు. అందులో ఒకటి ఈ సంఘ బహిష్కరణ.

చట్టంలోని ఈ లొసుగు ఆధారంగా గ్రామాల్లో కొందరు పెత్తందారులు, అసమాజిక శక్తులు సంఘ బహిష్కరణ అనే అస్త్రంతో అమాయకులను, నిస్సహాయులను తమ వ్యతిరేకులను,

తమకు నచ్చని వారిని, తమ మాట వినని వారిని సంఘ బహిష్కరణ అనే అస్త్రంతో సమాజం నుంచి దూరం చేసేవారు, వెలివేసేవారు.

సంఘ బహిష్కరణకు నిర్దిష్ట చట్టాలు లేవన్న విషయాన్ని గమనించిన మహారాష్ట్ర తొలిసారిగా ఒక చట్టాన్ని చేసింది.

మహారాష్ట్ర శాసనసభ తొలిసారి 2016 సంవత్సరంలో -Social boycot (prevention, prohibition and redressal) act 2016 అనే చట్టం చేసింది.

**2017 సంవత్సరం నుండి ఈ చట్టం అమల్లోకి వచ్చింది**

నేరస్థులను శిక్షించడానికి భారత చట్టాలు పకడ్బందీగా ఉన్నాయి. కానీ సంఘ బహిష్కరణ చేసే నేరానికి ప్రత్యేక చట్టం ఉండేది కాదు. ఈ సంఘ బహిష్కరణ అనే క్రూరమైన నేరాన్ని అదుపు చేయడానికి భారతదేశ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కలిసి సంఘ బహిష్కరణ నేరాన్ని అదుపు చేయడానికి ఒక కార్యాచరణను ప్రారంభించాయి. అమానుషమైన సంఘ బహిష్కరణను మనుషులపై రుద్దే వ్యక్తులను సమూహాన్ని శిక్షించడానికి ప్రభుత్వాలు పోలీసుల ద్వారా కేసులు పెట్టడం ప్రారంభించాయి.

**- ఆ చట్టాలు ఏమిటి?**

**- ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్ 1955**
(Protection of Civil Rights (PCR) act,1955 Sec 7 ప్రకారం సంఘ బహిష్కరణను చేసే వ్యక్తిని సమూహాన్ని అదుపులోకి తీసుకొని కేసులు రిజిస్టర్ చేసే అధికారాన్ని పోలీసులకు కలిగింది. అట్టి నేరస్తులకు శిక్షలు విధించే అధికారం కోర్టులకు కలిగింది్న

**సామాజిక ఆర్థిక బహిష్కరణ**
(Social Ostracization or Social Exclusion)
ఒక నేరమని, ఈ నేరాన్ని తగిన చట్టాలతో శిక్షించాలని అన్ని రాష్ట్రాలు, ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు ఖచ్చితమైన నిర్దేశాలు జారీ చేశాయి.ఈ చట్టం తో పాటు భారత శిక్షాస్మృతిలోని ఇతర చట్టాలను జోడించి సంఘ బహిష్కరణకు పాల్పడే వారిని అదుపు చేసే అవకాశం పోలీసులకు, చట్టానికి లభించింది.సంఘ బహిష్కరణ అంటూ సీతక్క మాట్లాడడంతో చట్టం పట్ల ఆమె అవగాహన లోకానికి తెలిసిపోయింది.తన రాజ్యాంగబద్ధ విధి నిర్వహణను సీతక్క తనకు తానే ఉల్లంఘించింది.చట్టాలను తృణీకరిస్తూ సీతక్క మాట్లాడడం ఏ విధంగానో సమర్థనీయం కాదు. ఒక మంత్రి తన పాలనా విధానంతో సమాజంలో ఆదర్శాలను నెలకొల్పాలి. చట్టం రాజ్యాంగం పట్ల విధేయతను స్థాపించాలి.సీతక్క మాట్లాడినది కేవలము తన ఎదురుగా ఉన్న వారిని రంజింప చేయడం మాత్రమే అవుతుంది."సీతక్క సంఘ బహిష్కరణ విధానం" చట్ట వ్యతిరేకమని రాజ్యాంగ వ్యతిరేకమని ఆమెకు తెలుసా




తెలియదా అని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు.

చట్టం నిప్పులాంటిది. తెలిసి ముట్టినా, తెలియక ముట్టిన నిప్పు నిప్పే.సీతక్క సంఘ బహిష్కరణ అంటూ చేసి మాట్లాడినా, తెలియక మాట్లాడినా నేరమే అవుతుంది నేరమే అవుతుంది.ఈ చట్టాల ప్రకారము సీతక్కకు కూడా ఇవే చట్టాలు వర్తిస్తాయి. చట్టం పరిధిలో రాజ్యాంగం పరిధిలో వ్యవహరించాల్సిన మంత్రి సీతక్క ఇలా అనాగరిక ప్రవచనాలు చేస్తే చట్ట ప్రకారం ఆమె కూడా శిక్షార్హురాలే అవుతుంది.ప్రభుత్వాలు ఉన్నది సక్రమమైన పాలనను సహేతుక పాలన అందించడం కొరకు.ఆ పాలనను చట్ట పరిధిలో రాజ్యాంగ పరిధిలో కొనసాగించాలి.సీతక్క ఇప్పుడు మామూలు పౌరురాలు కాదు.ఆమె స్వయంగా ప్రభుత్వంలో భాగస్వామి. చట్టం ప్రకారం, రాజ్యాంగం ప్రకారం పాలన కొనసాగిస్తానని ప్రమాణం చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క.

**- సీతక్క తన పూర్వ జీవితంలో ఒక సైదాంతికమైన భావజాలానికి గురై ఉండవచ్చు.**

**- సిద్ధాంతము ఈ దేశ చట్టాలను రాజ్యాంగాన్ని వ్యతిరేకించేది అయి ఉండవచ్చు్న**

**- పూర్వాశ్రమంలో సీతక్క ప్రజా కోర్టులు నిర్వహించి స్వయంగా శిక్షలు విధించి ఉండవచ్చు. అది గతం**

కానీ ఇప్పుడు ఆ పని విధానము పూర్తిగా రాజ్యాంగ, చట్ట వ్యతిరేకం. చట్టాలను రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వారు శిక్షార్హులే కదా!.. ఒక మంత్రిగా, ప్రభుత్వ క్యాబినెట్ సభ్యురాలిగా సీతక్కపై గురుతరమైన బాధ్యత ఉన్నది.చట్టాన్ని కాదని సమాంతర పాలన కొనసాగించే అధికారం ఎవరికి లేదు. ఒక వ్యక్తి అయినా, ఒక మంత్రి అయినా, ఎంత పెద్ద అధికారి అయినా చట్టానికి లోబడి వ్యవహరించాలి.రాజకీయాల్లో వాచాలత ఎక్కువైంది.సంచలనం కొరకు మాట్లాడడం అందరికీ అలవాటుగా మారింది.అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పాలకులు ఇలా సంచలనాత్మక వ్యాఖ్యలు చేయడము సబబు కాదు.సంఘ బహిష్కరణ ఏ రూపంలో ఉన్నా నేరమే.దాన్ని ప్రోత్సహించేవారు శిక్షార్హులే.

**- బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న సీతక్క ఇలా మాట్లాడితే, ఆమెను అభిమానించేవారు అనుసరించే వారు కూడా ఇలాగే మాట్లాడితే ఆదర్శ సమాజం ఇలా నిర్మాణం అవుతుంది?**

ప్రభావం చూపే స్థితిలో ఉన్నవారు సంయమనంతో వ్యవహరించాలి. సీతక్క కూడా ఈ విషయం తెలుసుకోవాలి.ఇప్పుడు ప్రభుత్వ పాలనలో ఉన్న సీతక్క తన గత జీవిత భావజాలాన్ని వదులుకోవాలి. సీతక్క సంఘ బహిష్కరణ సిద్ధాంతం చట్టరీత్యా తప్పు అని పెద్దలు ఆమెకు తెలియజేయాలి.

**- రాజ్యాంగం వర్ధిల్లాలి..**
**భారత చట్టాలు వర్ధిల్లాలి**

# అడ్వకేట్స్ సొసైటీ ఎన్నికలు పూర్తి

**- ఆఫీస్ బేరర్స్ ఎన్నిక...**
**- అధ్యక్షునిగా కె. శ్రీనివాస్ ఏకగ్రీవం...**

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా అడ్వకేట్స్ పరస్పర సహకార సొసైటీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్నికలు పూర్తి చేసినట్లు ఎన్నకల ప్రధాన అధికారి ఎర్రం విగ్నేష్ తెలిపారు.అధ్యక్షుడిగా కొండడోళ్ళ శ్రీనివాస్,ఉపాధ్యక్షునిగా బోధన్ రవీందర్,కార్యదర్శి



ఎన్నికల ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం..

వెంకట రమణ గౌడ్,సంయుక్త కార్యదర్శి విప్లవ్ కిరణ్,కోశాధికారి శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.డైరెక్టర్లుగా మాధాస్తు రాజారెడ్డ,శ్రీనివాస చక్రవర్తి,సంతోష్ నిర్మల్కర్,బిర్లా రామరావు,పి.వెంకటేశ్వర్,నారాయణ దాసు,కృష్ణ గోపాల్ రావు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.ఎన్నికైన ఆఫీస్ బేరర్స్ కు విగ్నేష్ ఎన్నికల ధ్రువపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మట్లాడుతూ సొసైటీ ఆర్థిక అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.సొసైటీ బలోపేతానికి నాయవాదుల సహకారం తీసుకుని ముందడుగు వేస్తామని అన్నారు.

# న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి...

**- బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రాములు..**

**కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్ 06..**

తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం కింద వివిధ సంక్షేమ చర్యల గురించి చర్చించడానికి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్, రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ల అధ్యక్షుల సంయుక్త సమావేశం గురువారం హైదరాబాద్ నగరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రాములు హాజరై న్యాయవాదులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారం గురించి తగు సూచనలు చేశారు. ముఖ్యంగా న్యాయవాదుల పరిరక్షణ హక్కుల చట్టం అమలులో తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. న్యాయవాది మృతి చెందితే 25 లక్షలు పరిహారం సభ్యులకు ఇవ్వటంతో పాటు విశ్రాంత న్యాయవాదులకు వారి జీవితకాలంలోనే 25 లక్షల రూపాయలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాది వైద్య ఖర్చుల కింద ఐదు లక్షల వరకు వైద్య ఖర్చులు పెంచాలని కుటుంబ సభ్యులకు భార్య, మైనర్ పిల్లలకు వర్తింప చేయాలని సూచించారు. ప్రతి న్యాయవాదికి హెల్త్ కార్డు అందించేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. వృత్తిలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి జూనియర్ న్యాయావాది కి స్టైఫెండ్ ఇవ్వడం గురించి, రాష్ట్రంలోని ప్రతి బార్ అసోసియేషన్ కు ప్రతి సంవత్సరం నిర్వహణ ఖర్చుల కోసం ఒక లక్ష రూపాయలు అందించేల కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము న్యాయవాదుల సంక్షేమం కోసం వంద కోట్లను కేటాయించినందున వాటిని న్యాయవాదులకు అందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ ప్రక్రియలో న్యాయవాదుల అందరి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సూచనలను విన్న చైర్మన్ నరసింహారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు అధ్యక్షులు రాములు పేర్కొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిరెడ్డి, కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ నంద రమేష్ లు పాల్గొన్నారు.

# న్యాయవాదుల ప్రయోజనాలే పరమావధిగా పనిచేద్దాం

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ టికెట్స్ ధరను వంద రూపాయల నుండి రెండు వందల రూపాయలకు పెంచడం జరిగిందని నిజామాబాద్ బార్ అస్సోసియేషన్ అధ్యక్షుడు మామిళ్ల సాయరెడ్డి తెలిపారు. హైదరాబాద్ హైకోర్టు ప్రాంగణంలోని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని ఆయన వివరించారు.పెంచిన ధరలు జూన్ 9 నుండి అమలులోకి రానున్నాయని తెలిపారు.ప్రస్తుతం న్యాయవాదుల రిటైర్మెంట్ బెనిఫిట్,ఒకవేళ మరణిస్తే మరణాంతర బెనిఫిట్స్ ఆరు లక్షల నుండి ఇరవై



లక్షలకు పెంచాలని కోరినట్లు తెలిపారు.బార్ కార్యాలయ మెంటనేన్స్ కు ఐదు లక్షలు,యువ న్యాయవాదులకు నెలవారీగా ఐదు వేల స్టయిఫండ్,హెల్త్ కార్డులలో న్యాయవాదుల తల్లితండ్రుల పేర్లు చేర్చాలని విన్నవించినట్లు పేర్కొన్నారు.న్యాయవాదుల రిక్రీయేషన్ భవనానికి స్థలం కేటాయించెవిదంగా కృషి చేయాలని కోరినట్లు తెలియజేశారు.మెడికల్ క్లయిమ్ రీ ఎంబర్స్ మెంట్ పెంచాలని,కార్పాస్ ఫండ్ ప్రతి ఆర్థిక సంవత్సరం ఇవ్వాలని విన్నవించినట్లు సాయరెడ్డి చెప్పారు.బార్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి నాగలక్ష్మితో కలిసి నూతన అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ టికెట్స్ ను ఆవిష్కరించినట్లు తెలిపారు.

# జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఎట్టకేలకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయడం జరిగింది

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 6**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ధర్మారం ఏరియాలలో పలువురు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమి చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. దేశిని కోటి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుండి సొంత ఇల్లు లేక కిరాయి ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదల కళలను సహకారం చేస్తూ వాళ్ళ పెదాలపై చిరునవ్వును చూడాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ బాబు కి ఈ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలపడం



జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. మారేపల్లి బిక్షపతి. పిట్టల శ్వేతా రమేష్. దేశిని రాధా సదానందం. కాంగ్రెస్ నాయకులు ముద్దు మల్ల రవి పోతుల శ్రీనివాస్ వినయ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు

# 11 ఏళ్ల మోదీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు...

- వరల్డ్ నెంబర్ 1 లీడర్ ప్రధాని మోదీ....
- వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక , సాహసోపేత నిర్ణయాలతో 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన....
- 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతం చేయాలి...

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జూన్ 6**

11 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, గ్లోబల్, వరల్డ్ మోస్ట్ పాపులర్ నంబర్ వన్ లీడర్ స్థానంలో ప్రధాని మోదీ ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో 2014 నుండి మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి నాయకులు, తిమ్మాపూర్ మండలం ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశానుసారం , రాష్ట్ర పార్టీ సూచన మేరకు, 11



సంవత్సరాల మోడీ ప్రభుత్వం - మోడీ సంకల్ప సాకారం పేరిట తిమ్మాపూర్ మండలంలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున మహాత్మా నగర్ లోని శ్రీ తపాలా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణ మండప ప్రాంగణంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జ సతీష్, అధ్యక్షత వహించిన బొంతల కళ్యాణ్ చంద్ర లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నాయకత్వంలో భారతదేశ దిశా దశ మారిందన్నారు. ఆత్మనిర్భార్ భారత్ , మేకిన్ ఇండియాతో దేశం తిరుగులేని శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న సంచలన, చారిత్రక నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పతంలోకి తీసుకువెళ్లాయన్నారు.



నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఉగ్రవాదుల స్థావరాలను మట్టు పెట్టి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు వెన్నులో వణుకు పుట్టించి దాయాదిదేశంపై సాధించిన చారిత్రక విజయంతో దేశ కీర్తి , ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే 11 ఏళ్ల మోదీ విజయవంత పాలన ప్రస్థానంపై జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ... సంకల్ప సాకారం పేరిట పలు కార్యక్రమాలను , ప్రోగ్రాంలను చేపట్టాలని జాతీయ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ ప్రోగ్రాంలన్నీ బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ప్రధానంగా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు తమ తమ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ముఖ్యంగా అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు . అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను చేపట్టాలని , పార్టీ సూచన పత్రంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేపట్టాలని సందర్భంగా పిలుపునిచ్చారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. సమావేశానంతరం అనంతరం శ్రీ తపాలా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కళ్యాణమండప ప్రాంగణం వద్ద బిజెపి శ్రేణులు పలు మొక్కలు నాటారు.

# ప్రజా, కార్మిక పోరాటయోధుడు మునీర్

- ఖని ప్రెస్ క్లబ్ లో సంస్మరణ సభ

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

ప్రజా పోరాట యోధుడు, కార్మిక సమస్యలపై అలుపెరుగని ఉద్యమం కొనసాగించిన గొప్ప వ్యక్తి మునీర్ అని పలువురు వక్తలు కొనియాడారు. సామాజిక ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ మునీర్ సంస్మరణ సభను శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్తో పాటు వివిధ పక్షాల ప్రతినిధులు హాజరై మునీర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. మునీర్తో పాటు అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం పొందిన ప్రెస్ క్లబ్ సభ్యులు సిరిశెట్టి చిరంజీవి, చాతబోయిన శ్రీనివాస్ల ఆత్మశాంతికై శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం ప్రారంభమైన



సంస్మరణ సభలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.వంశీ, సీనియర్ జర్నలిస్టు ఎస్.కుమార్, మాదాసు రామ్మూర్తి, కార్మిక సంఘాల నాయకులు కే.స్వామి, తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, రియాజ్ అహ్మద్, కేంగెర్ల మల్లయ్య, కే.విశ్వనాథ్, ఐ.కృష్ణ, రాములు, తోకల రమేష్, కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు, సీపీఐ నాయకులు గౌతమ్ గోవర్ధన్, సిపిఎం కార్యదర్శి మహేశ్వరి, మునీర్ సోదరుడు సంధాని తదితరులు మాట్లాడుతూ అమర జీవి మునీర్తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం సహా సామాజిక సమస్యలపై ఆయన పోరాడిన తీరు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మునీర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, కొండ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ బాధ్యులు బైరం సతీష్, కెఎస్ వాసు, మాదాసు శ్రీనివాస్, జక్కం సత్యనారాయణ, దబ్బెట శంకర్, మయూర్, జెవి రాజు, కళాకారులు లక్ష్మీనారాయణ, దయా నర్సింగ్, జనగామ రాజనర్సు, ఎజ్జ.రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి -రెవిన్యూ సదస్సులకు భారీ స్పందన తహసిల్దార్ వెంకటరెడ్డి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 6**

జమ్మికుంట మండలం ధర్మారం ,కొత్తపల్లి, రామన్నపల్లి గ్రామంలలో జమ్మికుంట మండల తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ గత మూడు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులకు హాజరవుతున్న ప్రజలకు రైతులకు అన్ని విధాల సహకరిస్తామని ఎలాంటి అనుమానం ఉన్న మాకు తెలియజేయాలని



అన్నారు రైతులు భూభారతి సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని మీ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు మొదటిరోజు విలాసాగర్ గ్రామంలో రెండు మూడు రోజులలో తనుగుల గ్రామంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వారి భూమి సమస్యల గురించి మాకు తెలియజేయడం జరిగిందని అన్నారు తేది 06.06.2025 న ధర్మారం కొత్తపెల్లి రామన్నపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 167 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగింది.





ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్. గిర్దావర్లు సత్యనారాయణ , ఎం పి ఎస్ ఓ సర్వేయర్ ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# జర్నలిస్టుల పిల్లలకి ఫీజు మినహాయించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతి




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్:**

కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... జర్నలిస్టులు సరైన వేతనాలు లేక కనీస ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది జర్నలిస్టులు విద్యార్థుల ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. జిల్లాలో అనేకమంది విలేకరులు జర్నలిజంలో నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిఈవో కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై డిఈవో సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ మండల్ అందోల్ కేజీబీవీలో వంట చేసే సిబ్బందికి శిక్షణ.కార్యక్రమం నిర్వహించారు



**కరపత్రం ప్రతినిధి పుల్కల్ మండల జూన్ 6**

అందోల్ కస్తూర్బా విద్యాలయంలో చదివే బాలికలకు నాణ్యమైన ఆహారం అందించాలని జి సి డి ఓ సుప్రియ అన్నారు ఆందోల్ కేజీబీవీ లో వంట చేసే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు జి సి డి ఓ సుప్రియ మాట్లాడుతూ. ఈ సంవత్సరం నుంచి కొత్త మెనూ అమలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు నాణ్యమైన వంటలు చేసేందుకు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆందోల్ కస్తూర్బా బాలికల విద్యాలయం ఎస్ ఓ జ్యోతి విద్యాలయ బృందం పాల్గొన్నారు

# గట్టు మల్లన్న స్వామిని దర్శించుకున్న మనాలి ఠాకూర్



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

చెన్నూరు నియోజకవర్గంలోని వేళల గ్రామంలో విశ్వాస భక్తితో ఆరాధించబడుతున్న శ్రీ గట్టు మల్లన్న స్వామి వారిని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, స్వామివారిని దర్శించుకుని కుటుంబానికి, ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులపై ఆలయ కమిటీతో చర్చించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ శ్రీ గట్టు మల్లన్న స్వామి దివ్య క్షేత్రం నమ్మకానికి, భక్తికి ప్రతీక. ఇక్కడి పూజలు మనసుకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తాయి. భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాల్లో మా వంతు సహకారం కొనసాగిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేళల గ్రామం ప్రజల ఆత్మీయ ఆహ్వానం, ఆదరణకు మనాలి ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు.